CCPS An AIChE Technology Alliance
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# ఉత్పత్తి ప్రక్రియ విధానంలో ముప్పులు

జనవరి 2015

నవంబరు మరియు డిసెంబరు 2014 ప్రోసెస్స్ సేఫ్టీ బికాన్లు ప్రపంచంలోని అత్యంత ప్రమాదాలు జరిగి 30 సంవత్సరాలు అయినది మనకి గుర్తు చేశాయి. ఆ రెండు ప్రమాదాలు, నవంబరు 1984లో సాన్ జౌన్ ఇహోసేటేక్, మెక్సికో నగరంలో ఎల్.పి.జీ టెర్మినల్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదం (1), డిసెంబరు 1984లో భారతదేశంలో భోపాల్‌లో జరిగిన విషవాయువు వ్యాప్తి (2), ఈ రెండు ప్రమాదాలు అత్యంత తీవ్ర ప్రభావాన్ని వేల సంఖ్యలో జీవనాలపై చూపాయి. "మీరు ఏమి చేయ్యాలి? అనే శీర్షికతో బికాన్ మిమ్మల్ని ఆలోచింపజేసి మీ కర్మాగారంలో ఎటువంటి ప్రమాదం జరిగే ఆస్కారం ఉందో, అటువంటి పరిస్థితుల్లో మీ యొక్క పాత్ర ఏమిటి, అటువంటి ప్రమాద సంఘటన పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి.

అయినప్పటికీ, మీ కార్మాగారము సంభవించే ఆస్కారం ఉన్న అత్యంత ముప్పు గురించి తెలుసుకోండి, అది పైన పేర్కొన్నంత పెద్ద సంఘటన కాకపోవచ్చు. ముప్పు అంటే ఎంత తరుచుగా సంభవించే ఆస్కారం మరియు దాని తీవ్రతల మిశ్రమము(3). ఉత్పత్తి ప్రక్రియలో సంభవించే అత్యంత ప్రమాదకరం పరిస్థితి, మీ ప్లాంటులో ఎదురు కాకపోవచ్చు, అసలు జరగకపోవచ్చు కూడా. ఇతర చిన్న చిన్న ప్రమాదాలు సంభించి, అవి భారీ ప్రమాదానికి దారి తీయవచ్చు; ఆ రకంగా కూడా పెనుప్రమాదం జరగవచ్చు. అందువల్ల మీరు మీ కర్మాగారములో సంభవించే ఆస్కారం ఉన్న అన్ని ముప్పుల గురించి తెలుసుకోండి మరియు ఆ పరిస్థితిలో మీ యొక్క పాత్రను గుర్తించండి.

1


2


3



## మీరు ఏమి చేయాలి?

డిసెంబరు 2014. బికానులో సూచించబడిన ప్రశ్నల వంటివి అడిగి, మీ కర్మాగారంలో ఉత్పత్తిపరమైన ముప్పుల గురించి తెలుసుకోండి.

- నా పనిప్రదేశంలో, నా పనిలో ఎటువంటి ముప్పులకు ఆస్కారం ఉంది?
- ముప్పులను అరికట్టుటకు ఎటువంటి పరికరాలు / విదానాలు కలవు?
- ఉత్పత్తిలో ఎదురయ్యే ముప్పులు వాటి నివారణ, అవి జరిగినచో – నష్టాన్ని తగ్గించే చర్యలను ఎలా తీసుకోవాలి?
- ఉత్పత్తి ప్రక్రియలో భద్రతా విషయంలో యాజమాన్య విధానం కర్మాగారానికి అనువైనదా/ సరిగ్గా పనిచేస్తున్నాయా? అనే ఆ విషయం నాకు ఎలా తెలుస్తుంది?
- కర్మాగారములో ఉత్పత్తి ప్రక్రియలో ఎదురయ్యే ముప్పులను అరికట్టే విధివిధానాలను సరిగ్గా ఉన్నాయో లేవో అనే విషయములో నాపాత్ర గురించి చర్యలు తీసుకోవడం.

**ఉత్పత్తి ప్రక్రియలో ఎదురయ్యే ముప్పు అర్థం చేసుకొని మీ పాత్రను తెలుసుకొని, వాటిని అరికట్టండి**

©AIChE 2015. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Czech, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.